

ఉద్యోగులపై పనిభారం తగ్గించాలని డిమాండ్

ప్రజాశక్తి - రామచంద్రపురం

ఉద్యోగులపై పనిభారం తగ్గించాలని జిల్లా అడహక్ కమిటీ అధ్యక్షులు మాదవరపు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. అన్నయ్యపేట గ్రామ పంచాయతీలో శుక్రవారం ఎపి ఎన్జీఒ ఉద్యోగుల సంఘం సమావేశం నిర్వహించారు. అసోసియేషన్ రామచంద్రపురం తాలూకా యూనిట్ అధ్యక్షులు చిక్కాల సూర్యారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ పిఆర్సి కమిటీ నియమించాలని, పెండింగ్ డిఎలు విడుదల చేయాలని, ఉద్యోగులకు రావలసిన బకాయిలుచెల్లించాలని ప్రభుత్వానికి రాష్ట్ర సంఘం విజ్ఞప్తిచేసిందన్నారు. డిమాండ్స్ ఆమోదించకుంటే పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, విలేజ్ హెల్త్ సెక్రటరీ రాజేశ్వరి, సచివాలయం సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

బాణసంచా కేంద్రాల్లో భద్రత గాలికి

- కనీస ప్రమాణాలు పాటించని వ్యాపారులు
- కూలీల ప్రాణాలకు ముప్పు

జీవితంలో వెలుగులు నింపాల్సిన దీపావళి పండగ.. కొందరి స్వార్థంతో చీకట్లను తెస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా, అజాగ్రత్తగా బాణసంచా తయారీ, నిల్వలు చేస్తుండడంతో అనేక మంది అమాయకుల ప్రాణాలు కోల్పోతున్నారు. ఏటా ఇలాంటి దుర్ఘటనలు జిల్లాలో చోటు చేసుకుంటున్నాయి. దీపావళి పండగ అంటేనే బాణసంచా కాల్చడం. లైసెన్స్ పొందినవారు బాణసంచా తయారీలో నిమగ్నమయ్యారు. అధికారికంగా బాణసంచా తయారీ చేసే వారికంటే అనధికారికంగా చేసేవారు ఎక్కువ. గతంలో అధికారికంగా బాణసంచా తయారీ చేసే కేంద్రాలతో పాటు అనధికారికంగా బాణసంచా తయారీచేసే చోట కూడా ప్రమాదాలు సంభవించి అధిక సంఖ్యలో ప్రాణాలు కోల్పోయిన ఘటనలున్నాయి. కనీస వసతులు, భద్రతలేమితో బాణసంచా తయారీ, దుకాణాలు, గోదాముల్లో కూలీల ప్రాణాలు గాలిలో దీపంలా మారిపోతున్నాయి. పొట్టకూటి కోసం పనికి వెళ్తున్న కూలీల ప్రాణాలకు కనీస బీమా లేకపోవడంతో వందలాది మంది కూలీల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. తాజాగా రాయవరంలో ఎనిమిది మంది కూలీలు బాణ సంచా దుకాణం వద్ద అగ్ని ప్రమా దంలో ప్రాణాలు వదిలారు.

ప్రజాశక్తి - రాజోలు

బాణసంచా దుకాణాలు, తయారీ కేంద్రాలు, గోదాముల వద్ద ఉండాల్సిన కనీస సదుపాయాలు లేక ప్రమాదాల బారిన పడుతున్నారు. కనీసం విద్యుత్ సర్ఫరా కూడా ఉండకూడదనే నిబంధన ఉన్నా దాన్ని అంతా బేఖాతరు చేస్తున్నారు. దానికి తోడు అగ్నిప్రమాదం సంభవించినప్పుడు ప్రమాద తీవ్రతను తగ్గించే పరికరాలు తూతూమంత్రంగా ఏర్పాటు చేయడం, ప్రమాదం సంభవించినప్పుడు ఏం చేయాలో సిబ్బందికి కనీస అవగాహన ఉండదనే ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆరోపణలకు బలం చేకూరుస్తూ తరచూ సంభవించే అగ్ని ప్రమాదాల వల్ల ప్రాణాలు కోల్పోయిన ఘటనలు జిల్లాలో చాలానే జరిగాయి.

లైసెన్స్ కేంద్రాలు 50 మాత్రమే

దీపావళికే కాక పలు సందర్భాల కోసం బాణసంచా తయారు చేస్తుంటారు. ప్రస్తుతం దీపావళికి బాణసంచా తయారు చేసే పనిలో జిల్లాలో బాణసంచా తయారీ కేంద్రాలున్నాయి. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని వేట్లపాలెం, జువ్విపాడు, ద్రాక్షారామం, వేళంగి, రాయవరం, వి.సావరం, కొమరిపాలెం, బిక్కవోలు, మండపేట తదితర ప్రాంతాల్లో తయారీ కేంద్రాలున్నాయి. ఏడాది పొడవునా ఇక్కడి వ్యాపారులకు చేతినిండా పని ఉంటుంది. బాణసంచా తయారీ కోసం ఫారమ్20, కేవలం అమ్మకం కోసం ఫారమ్ 24 జారీ చేస్తారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 50కి పైగా లైసెన్స్ తయారీ కేంద్రాలు ఉన్నాయి.



ఈనెల9న రాజోలు సర్కిల్ పరిధిలో బాణసంచా కేంద్రాల పరిశీలన

పేలుడు ఘటనలు ఇలా..

బాణసంచా తయారీ సందర్భంలో అనేక ప్రమాదాలు జిల్లాలో చోటు చేసుకున్నాయి. జిల్లాలోని మండపేట, జువ్విపాడు, ద్రాక్షారామం, కొమరిపాలెం, రాయవరం, బిక్కవోలు,యు.కొత్తపల్లి మండలం వాకతిప్ప తదితర చోట్ల బాణసంచా కేంద్రాల్లో ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. అయితే వాకతిప్పలో 2014 అక్టోబర్ 22న చోటు చేసుకున్న ఘటన జిల్లాలో అతి పెద్ద దుర్ఘటనగా చెప్పవచ్చు. ఈప్రమాదంలో 18 మంది మృత్యువాత పడ్డారు. ఈ ప్రమాద ఘటన అనేక లోపాలను ఎత్తిచూపింది. గతేడాది మండపేట మండలం ఏడిదలో దీపావళి ముందు రోజు జరిగిన దుర్ఘటనలో ఒకరు మృతి చెందారు. ఈ ఏడాది సెప్టెంబర్ 30న కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం విలస గ్రామంలో తాము నిర్వహిస్తున్న కిరాణా షాపులో బాణసంచా పేలి భార్యాభర్తలు కంచర్ల శ్రీనివాసరావు, సీతామహాలక్ష్మి మృతి చెందారు. తాజా ఐదివల రాయవరంలో చోటుచేసుకున్న ఘటనలో 8 మంది మృతి చెందారు.

కూలీలకు బీమా కరువే

బాణసంచా దుకాణాల వద్ద నిప్పుతో చెలగాటం ఆడాలని కూలీలకు తెలిసినా పొట్టకూటి కోసం తెగించి పనులు చేస్తుంటారు. కూలీలకు కనీసం బీమా కట్టకుండా గాలికి వదిలేస్తుండటం బాణసంచా తయారీ కేంద్రాల యజమానులు నిబద్ధతకు అద్దం పడుతోంది. అధికారులైనా తప్పనిసరిగా ప్రమాద నివారణ ఎక్యూప్‌మెంట్ నిబంధనలు పాటించాల్సిన బాధ్యత తీసుకునేలా జాగ్రత్తలు పాటించాలి. కూలీలకు బీమా సదుపాయం ఉండేలా చర్యలు తీసుకోవాలి.

అన్నింటా అప్రమత్తత అవసరం

ఈ అగ్నిప్రమాదాల నివారణకు అత్యంత జాగ్రత్తగా ఉండాల్సిన బాధ్యత అధికారులపైనే ఉంటుంది. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జిల్లాలో మండపేట, రామచంద్రపురం, కొత్తపేట ప్రాంతాల్లో బాణసంచా వ్యాపారాలు ఎక్కువ. ఆయా ప్రాంతాల్లో దుకాణాల వద్ద భద్రత ప్రమాణాలు నూరుశాతం అమలయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి. కొత్తగా బాణసంచా గోదాములు, తయారీ కేంద్రాలకు అనుమతి ఇచ్చేప్పుడు జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉంది.

బాణసంచా తయారీ, నిల్వలపై నిఘా



అక్రమంగా టపాసులు తయారీ, సరఫరా, విక్రయాలు చేసేవారిపై పోలీసు నిఘా ఉంచాం. రాజోలు సర్కిల్ పరిధిలో దీపావళి బాణ సంచా గోదాములపై నిఘా ఉంచాము. భద్రత ప్రమాణాలు పాటిస్తూ వ్యాపారాలు నిర్వహించాలి. రహస్యంగా మందుగుండు సామ గ్రి తయారీ, నిల్వలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామి. అటువంటివారిపై 9440796526 నంబర్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

-టివి.నరేష్ కుమార్, సిఐ రాజోలు

ధాన్యం సేకరణకు చర్యలు : జెసి



రైస్ మిల్లర్లతో మాట్లాడుతున్న జెసి టి.నిషాంతి

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లాలో ఖరీఫ్ సీజన్ 2025-26 సంవత్సరానికి సంబంధించి ధాన్యం సేకరణ పకడ్బందీగా చర్యలు చేపట్టాలని జెసి టి.నిషాంతి లైన్ డిపార్ట్మెంట్ అధికారులను, మిల్లర్లను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు పౌరసరఫరాల అధికారులు మిల్లర్లతో సమావేశం నిర్వహించి ఖరీఫ్ సీజన్లో ధాన్యం కొనుగోలు సన్నద్ధత చర్యలపై సమీక్షించారు. జిల్లాలో ధాన్యం సేకరణకు చేపట్టవలసిన పటిష్ట చర్యలపై మిల్లర్లకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ జిల్లాలోని రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం సేకరణ సజావుగా చేపట్టే విధంగా ముందస్తు ప్రణా ళికతో సిద్ధంగా ఉండాలన్నారు. వ్యవసాయ, పౌరసరఫరాలు, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయం, మిల్లర్లతో సహకారం చేసుకుంటూ ధాన్యం సేకరణ చేపట్టాల న్నారు. సాగు విస్తీర్ణం ఆధారంగా జిల్లావ్యాప్తంగా 4 లక్షల 40 వేల మెట్రిక్ టన్నులు ధాన్యం దిగుబడి రానున్నదని దీనిలో స్థానిక వినియోగానికి పోను మిగిలిన 3 లక్షల 50 వేలు మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలుకు పౌర సరఫరాల శాఖ లక్ష్యంగా నిర్దేశించిందన్నారు. ధాన్యం సేకరణకు గాను జిల్లావ్యాప్తంగా 85 లక్షలు గోనె సంచుల సిద్ధం చేయాలన్నారు. రవాణా వాహనాల జిపిఎస్ కోఆర్డినేట్స్ తో రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని అన్నారు. రైతు సేవా కేంద్రాల నుంచి మిల్లులకు చేరే ధా న్యంలో తేమ శాతంలో ఎలాంటి వ్యత్యాసాలు ఉండకూడదని, రెండు చోట్ల ఒకే కంపెనీకి చెందిన తేమ శాతం కొలిచే యంత్రాలు ఉండాలని ఆదేశించారు. తేమ శాతాన్ని నిర్ధారించడంలో సిబ్బంది జాగ్రత్తగా వ్యవహరించే విధంగా చూడాలన్నారు. ఆ గ్రామంలో రోజుకు ఎంత మొత్తం లో ధాన్యం దిగుబడి రావచ్చనే విషయంపై గ్రామ వ్యవసాయ సహాయకులు అవగాహన కలిగి ఉండా లని, కోత కోసే విషయాన్ని రైతు సేవా కేంద్రంలో ముం దుగా తెలియపరిచేవిధంగా రైతులకు గ్రామ సభల ద్వారా అవగాహన పరచాలని, తద్వారా ధాన్యాన్ని మిల్లులకు తరలించడంలో ఏర్పడే గందరగోళాన్ని నిరోధించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 151, రైస్‌మిల్లులు ఉన్నాయన్నారు. వీటికి కెపాసిటీ ఆధారంగా లక్ష్యా లు నిర్దేశిస్తామన్నారు. సీఎంఆర్ సేకరణ లో జిల్లా మొదటి ప్లేస్ లో నిలిచిం దని రానున్న ఖరీఫ్ లో కూడా అదే స్ఫూర్తితో ధాన్యం సేకరణ పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి ఏ ఉద య భాస్కర్, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ పి శ్రీనివాసరావు, ఎఫ్ సి ఐ రీజినల్ మేనేజర్ గంగాధర్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు చౌదరి లక్ష్మీనా రాయణ మిల్లర్ల ప్రతిని ధులు పాల్గొన్నారు.

జాబ్ కార్డ్ ఉన్నవారికి ఇకెవైసి తప్పనిసరి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

జాబ్ కార్డు ఉన్న ఉపాధి హామీ కూలీలు ప్రతి ఒక్కరు ఈ కేవైసీ చేయించుకోవాలని ఎన్ఆర్ఇజిఎస్ ఎపిఒ ఎం.రంజిత్ సింగ్, జెఇ రవికుమార్ అన్నారు. శుక్రవారం కపిలేశ్వరపురం మండల పరిధి తాతపూడి, వెదురుమూడి,గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద నిర్వహించిన ఉపాధి హామీ గ్రామ సభల్లో 2026 -2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గ్రామాల్లో గుర్తించిన ఉపాధి హామీ పనుల వివరాలను ఆయా ఫీల్డ్ అసిస్టెంట్లు పి మహాలక్ష్మి, బోణం సత్తిబాబు గ్రామ సభలో చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఇజిఎస్ ఎపిఒ ఎం.రంజిత్ సింగ్ మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టంలో జాబ్ కార్డు కలిగిన ఉపాధి కూలీలు ప్రతి ఒక్కరూ ఫీల్డ్ అసిస్టెంట్ లాగిన్ లో తప్పనిసరిగా ఇకెవైసి చేయించుకోవాలని అన్నారు. తాతపూడి గ్రామంలో 79 పనులను వెదురుమూడి గ్రామంలో 43 పనులను గుర్తించినట్లు తెలిపారు. ఈ పనుల వివరాలను ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు ఎపిఒ రంజిత్ సింగ్ తెలిపారు. ఆయా గ్రామ సభల్లో ఉప సర్పంచ్ చుంద్రు అచ్యుతరామారావు, ఎంపిటిసి సభ్యురాలు జిత్తుగ వెంకటలక్ష్మి, కొప్పిశెట్టి శ్రీనివాస్, జగ్గంశెట్టి సత్యనారాయణ, గ్రామ కార్యదర్శులు బ్రహ్మాజీరావు, వై.శారద,జేఈ రవికుమార్, ఫీల్డ్ అసిస్టెంట్లు బి.సత్యనారాయణ, పి.సీతామాలక్ష్మి , మేట్లు, ఉపాధి కూలీలు, రైతులు పాల్గొన్నారు.



విలసవిల్లిలో పనుల పర్యవేక్షిస్తున్న సర్పంచ్ ఊర్మిళదేవి

అంటు వ్యాధులు ప్రబలకుండా చర్యలు

ప్రజాశక్తి- ఉప్పలగుప్తం

వర్షాకాలంలో గ్రామంలో అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ సలాది ఊర్మిళదేవి తెలిపారు. విలసవిల్లి పంచాయతీ పరిధిలో శుక్రవారం ముమ్మర పారిశుధ్య పనులను సర్పంచ్ ఊర్మిళదేవి ఆధ్వర్యంలో చేపట్టారు. గ్రామంలో అంటూ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ పడవేయకుండా పరిశుభ్రత పాటించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు సలాది సతీష్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

చెముడులంకలో అన్నదానం

ప్రజాశక్తి - ఆలమూరు

విజయదశమి వేడుకలలో భాగంగా చెముడులంకలో శుక్రవారం భారీ అన్నదానం జరిగింది. ఈ కార్యక్రమాన్ని సొసైటీ అధ్యక్షులు నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ నాగిరెడ్డి వెంకటరత్నం హాజరై ప్రారంభించారు. సుమారు 10వేల మంది వరకు ఈ అన్నదా నానికి విచ్చేశారని కమిటీ తెలిపింది. కార్యక్రమంలో నాగిరెడ్డి సత్యానందం, కొత్తపల్లి రాంబాబు, గుండు మల్ల రాంబాబు, సిరంగుల సతీష్, అడబాల వీర్రాజు, రాయుడు వెంకటేష్, నాగిరెడ్డి రామకృష్ణ, ఉంగరాల బాబులు తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



చేనేత రంగాన్ని రక్షించాలని డిమాండ్

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

రాష్ట్రంలో చేనేత సహకార రంగ వ్యవస్థను రక్షించాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి బాలకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం కపిలేశ్వరం మండలం అంగర లో శ్రీగణపతి చేనేత సహకార సంఘం సొసైటీ వద్ద చేనేత కార్మికులు 13 రోజులుగా చేస్తున్న రిలే నిరాహార దీక్షలను సందర్శించి కార్మికులు చేస్తున్న పోరాటానికి మద్దతు తెలిపారు. బాలకష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో చేనేత సహకార సంఘాలకు చెల్లించవలసిన బకాయిలు సుమారుగా రూ.203 కోట్లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే అంగర గణపతి చేనేత సహకార సంఘానికి రావలసిన సుమారు రూ.4 కోట్లు తక్షణ మే విడుదల చేసి కార్మికులకు ఉపాధి కల్పించా లన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కట్టా శివ దుర్గారావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి వాసా గంగాధర రావు, గోరు రాజు, పశ్చిమగోదావరి జిల్లా చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద జోగేశ్వరరావు, అధ్యక్షులు చల్లావీరభద్రుడు, బళ్ళ చిన వీరభద్రరావు, వాసా రామలింగం, జంజం శివ భావనారాయణ, చేనేత కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న రాష్ట్ర నాయకులు, చేనేత కార్మికులు

విద్యతోనే బాలికాపురోభివృద్ధి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

బాలికలు అన్ని రంగాల్లోనూ పురోభివృద్ధి సాధించాలంటే అది ఒక విద్యతోనే సాధ్యపడుతుందని శ్రమ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ బి.నాగేశ్వరి అన్నారు. అంతర్జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం మండలంలోని వల్లూరు, నల్లూరు, కపిలేశ్వరపురం, నల్లూరు గ్రామాల్లోని ఉన్నత పాఠశాలల్లో శ్రమ స్వచ్ఛంద సంస్థ, ఐసిడిఎస్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశాల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. బాల్య వివాహాలు, యుక్త వయసులో వచ్చే మార్పులు, బాలల అక్రమ తరలింపు, బాలికలపై జరుగుతున్న అత్యాచారాలు అఘాయిత్యాలు, బాలికల విద్య, ఆత్మరక్షణ తదితర అంశాలపై వివిధ అంశాల పై అవగాహన కల్పించారు. కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, మహిళా పోలీస్, హెల్త్, అంగన్‌వాడీ టీచర్లు, బాలికలు, శ్రమ స్వచ్ఛంద టీం సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శ్రమ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ నాగేశ్వరి

పిపిపి విధానంపై మత్స్యకారుల తిరుగుబాటు

ప్రజాశక్తి - సఖినేటిపల్లి

ప్రభుత్వం చేపట్టిన పిపిపి విధానంపై అంతర్వేది పల్లిపాలెంలో స్థానిక మత్స్యకారులు తిరుగుబాటు చేశారు. గ్రామంలో గల మినీ ఫిషింగ్ హార్బర్ నిర్వహణను ఆర్ఆర్ అనే ప్రయివేటు ఏజెన్సీకి అప్పగించడంపై పి.జయకృష్ణ నేతృత్వంలో స్థానిక మత్స్యకారులు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎట్టి పరిస్థితిలోను హార్బర్‌ని ప్రయివేటు వ్యక్తులకు అప్పగిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రయివేటు ఏజెన్సీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తమ ఫిషరీస్ లేబర్ సొసైటీ నుంచి హార్బర్ నిర్మాణానికి 20 ఎకరాల భూమి ఇచ్చి, అంతా సవ్యంగా జరిగి ఇప్పుడిప్పుడే మాకు ఆర్థికంగా చేయూత అందుతున్న సమయంలో మమ్మల్ని బయటకు నెట్టేయడం ఎంతవరకు సమంజసమని ఆవేదన వ్యక్తం చేశారు. నలభై ఏళ్లుగా ఇదే వృత్తిని నమ్ముకుని జీవనాధారం సాగిస్తున్న మా పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు. పిపిపి విధానంతో ప్రభుత్వం, ప్రయివేటు, ప్రజల భాగస్వామ్యమని నమ్మ బలికిన ప్రభుత్వం ప్రజలకు మొండి చేయి చూపుతోందన్నారు. ఈ విధానం వలన స్థానిక ఫిషింగ్ హార్బర్ పరోక్షంగా ప్రయివేటు వ్యక్తులచేతిలో ఉంటుందని స్పష్టం చేశారు. వేరు వేరు జిల్లాల నుంచి మా మత్స్యకార కుటుంబాలు ఇక్కడకు వేటకు వచ్చి జీవనాధారం పొందుతూ అన్నదమ్ముల వలె కలిసిబతకుతున్న మిమ్మల్ని విడదీయొద్దని వేడుకుంటున్నారు. ఈ హార్బర్ కమిటీ కి కూడా తెలియకుండా ఈ హార్బర్‌ని పిపిపి పద్ధతిలో ప్రయివేటు ఏజెన్సీకి అప్పగించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ హార్బర్‌ని ప్రయివేటు వ్యక్తులకు చెందకుండా ఉండేలా స్థానిక ఎంఎల్ఎ దేవ వరప్రసాద్, కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.



అంతర్వేది పల్లెపాలెంలో మత్స్యకారుల ఆందోళన

ఆలయ ట్రస్ట్‌కు టేబుళ్లు, కుర్చీల బహూకరణ

ప్రజాశక్తి - ఆలమూరు

మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయ అన్నపూర్ణ అన్నదానం ట్రస్ట్‌కు దాతలు రూ.60 వేల విలువ గల టేబుల్స్, కుర్చీలు బహూకరించారు. అన్నపూర్ణ ట్రస్టు ద్వారా జరుగుతున్న అన్నదానంలో కుర్చీలు టేబుల్స్ లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించి ఆలమూరుకు చెందిన వ్యాపారవేత్త, మురళీ కృష్ణ సంస్థల అధినేత వంటిపల్లి కృష్ణమూర్తి 20 టేబుల్స్ వంటిపల్లి మిషిత కృష్ణ, మిహిరా కృష్ణలు 60 కుర్చీలు సమకూర్చారు. వీటిని శుక్రవారం ఆలయ ట్రస్ట్‌కు కొత్తపేట నియోజకవర్గ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, ప్రముఖ వ్యాపారవేత్త వంటిపల్లి పాపారావు, విశాలాక్షి దంపతులు, వీరి కుమారుడు వంటిపల్లి మురళీకష్ణ అందజేశారు. అన్నదాన ట్రస్ట్‌కు టేబుల్స్ కుర్చీలు బహూకరించిన సందర్భంగా ఆలయ కమిటీ ఛైర్మన్ వంటిపల్లి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పాపారావు విశాలాక్షి దంపతులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకులు అంగర వేణుగోపాల ఆచార్యులు, ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్ వంటిపల్లి సతీష్ కుమార్, ఆలయ నిర్వాహ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



సాయం అందజేస్తున్న మంత్రి సుభాష్

బాధితునికి మంత్రి సుభాష్ రూ.20 వేల సాయం

ప్రజాశక్తి - రామచంద్రపురం

అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఒక వ్యక్తికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రూ. 20 వేలు సాయం అందించారు. వెంకటాయపాలెం శివారు కరణం పేటకు చెందిన కొప్పిశెట్టి అన్నవరం అనారోగ్యంతో బాధపడుతున్నారు. కూటమి పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మంత్రి ఆయన ఇంటికి నేరుగా వెళ్లి పరామర్శించి రూ.20 వేల చెక్కును సాయంగా అందించారు. బాధిత కుటుంబీకులు కష్టకాలంలో ఉన్న తమ కుటుంబానికి ఆసరాగా నిలిచిన మంత్రి సుభాష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి సుభాష్ వెంట కూటమి పార్టీ నాయకులు టేకుమూడి సత్యనారాయణ, నాగరాజు, రాజేష్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

మృతులకు రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి

ప్రజాశక్తి - రామచంద్రపురం

రాయవరం మండలం లోని గణపతి ఫైర్ వర్క్స్ లో బుధవారం సంభవించిన అగ్నిప్రమాదం లో బాధిత కుటుంబాలు ఒక్కొక్కరికి రూ.50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేశాయి. ఈ ఘటనపై ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ఈ సంఘటన విషాదకరమని ఐఎఫ్‌టియు ఉమ్మడి జిల్లా కార్యదర్శి చీకట్ల వెంకటేశ్వరరావు, పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్ధూ, ఎఐకెఎంఎస్ జిల్లా నాయకుడు వెంటపల్లి భీమ శంకరం తదితరులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉండాలంటే రెవెన్యూ, అగ్నిమాపక పరిశ్రమల, కార్మిక శాఖలు నిరంతర పర్యవేక్షణ చేయాల న్నారు. భద్రతా ప్రమాణాలు పాటించని యజమానులు, తనిఖీల్లో నిర్లక్ష్యం గా ఉన్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత సంఘటన స్థలాన్ని సంద ర్శించినప్పటికీ ఎటువంటి నష్టపరిహారం ప్రకటించకపోవడం విచారకరమని తెలిపారు. శనివారం బాధిత కుటుంబాలను ప్రజాసంఘాల ప్రతినిధులు పరామర్శించనున్నట్లు తెలిపారు. మతుల కుటుం బాలకు రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, గాయపడిన వారికి ప్రభుత్వం ద్వారా వైద్యం అందించాలని, క్షతగాత్రుల కుటుంబాలకు రూ.10 లక్షల ఆర్థిక సహాయం ఇవ్వాలని ప్రభుత్వాని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్‌చేశారు.

వాడపల్లి వెంకన్న బ్రహ్మోత్సవాలు ప్రారంభం




శేష వాహనంపై వెంకటేశ్వర స్వామి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి 13వ వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభ మ య్యాయి. ఆలయాన్ని వివిధ రాష్ట్రాల నుంచి తీసుకొచ్చిన వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించారు. శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామికి మొదటి రోజు ఉదయం స్వస్తి వచనము, విష్వక్సేన పూజ, పుణ్యా హవచనము, విశేషార్చన, నీరాజన మంత్రపుష్పం కార్య క్రమాలు జరిగాయి. సాయంత్రం అంకురార్పణ వాస్తు పూజ, వాస్తుహోమం, ధ్వజారోహణ కార్యక్రమాలను అర్చ కులు నిర్వహించారు. ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు దంపతులు, ఆలయ డిసి నల్లం సూర్య చక్రధరరావు దంపతులు బ్రహ్మోత్సవాల కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రాత్రి 8 గంటలకు కేరళ వాయిద్యాలు, సన్నాయి మేళాలు పలు సాంస్కృతిక కార్యక్రమాల నడుమ శేష వాహనంపై పరవాసుదేవ అలంకరణలో వెంకటేశ్వర స్వామి ఆలయ మాడ వీధుల్లో విహరించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా యాత్రికులతో ఆలయ మాడవీధులు నిండిపోయాయి. ఆలయ డిసి నల్లం సూర్యచక్రధర్ రావు ఏర్పాట్లను పర్యవేక్షించారు

ఏర్పాట్లను పరిశీలించిన ఐజి

వెంకన్న బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్, జిల్లా ఎస్‌పి రాహుల్ మీనా, డిఎస్‌పి మురళీమోహన్ తో శుక్రవారం పరిశీలించారు. ఏర్పాట్లపై ఆలయడిసి నల్లం సూర్యచక్రధర్‌రావు, సిఐ సిహె చ్.విద్యాసాగర్, ఎస్ఐ ఎస్.రాముతో సమీక్షించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బ్రహ్మో త్సవాల సందర్భంగా ఎస్‌పి ఆధ్వర్యంలో ప్రత్యేక బందో బస్తు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఏలూరు రేంజ్ పరిధిలో స్టేషన్లకు 800 సిబ్బందిని నియ మిస్తు న్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈయనకు తొలుత ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. అనంతరం వేద పండితులచే ఆశీర్వచనం చేయించి తీర్థ ప్రసా దాలతో పాటు స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.



ఐజికి స్వామి వారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఆలయ డిసి



వైద్య శిబిరంలో మందులు పంపిణీ చేస్తున్న సర్పంచ్

పలువురికి ఉచిత వైద్య సేవలు

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

అమలాపురం ఎఎస్ఎ ఆసుపత్రి వారు నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరంలో శుక్రవారం పలువురికి వైద్యసేవలు అందించారు. అమలాపురం మండలం గున్నేపల్లి అగ్రహారం గ్రామ పంచా యతీ వద్ద సర్పంచ్ పెద్దిరెడ్డి రామచంద్రరావు (రాము)ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ ఎం.శివఆశిష్ (ఊపిరితిత్తులస్పెషలిస్ట్), డాక్టర్ జి.అంజలి (జనరల్‌మెడిసిన్), మాన సిక వైద్య నిపుణులు పి.సౌమ్య రోగులకు వైద్యం అందించారు. అలాగే బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు మెంబర్లు కేతా శ్రీలక్ష్మి, అనుపిండి సీతా రామయ్య, డాక్టర్ కాండ్రేగుల సత్యనారాయణ, గ్రామపెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

ఆత్మహత్యకు పాల్పడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఆర్థిక బాధలు తాళలేక ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన వ్యక్తి పరిస్థితి విషమించి శుక్రవారం మృతి చెందాడు. ఎస్ఐ రవికుమార్ తెలిపిన వివరాల మేరకు గత నెల చివరి వారంలో తేతలి గ్రామానికి చెందిన గంటా గౌతమ్ కుమార్(27) పురు గులు మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. కు టుంబ సభ్యులు వెంటనే అతన్ని రాజానగరం జిఎస్ఎల్ ఆసుపత్రికి తరలించారు. అప్పటి నుంచి చికిత్స పొం దుతున్నాడు. పరిస్థితి విషమించడంతో శుక్రవారం మృ తి చెందాడు. అతనికి భార్య, తొమ్మిది నెలల చిన్నారి ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

కలుపు మందు తాగిన మహిళ మృతి

ప్రజాశక్తి - పెరవలి

కలుపు మందు తాగిన మండలం కాకరపర్రు గ్రామానికి చెందిన వీరవల్లి వెంకట దుర్గ కళ్యాణి లక్ష్మి(25) మృతి చెందింది. ఆమె ఈ నెల 5న కలుపు మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. కుటుంబ సభ్యులు ఆమెను తణుకులోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. అప్పటి నుంచి ఆమె చికిత్స పొందుతుంది. పరిస్థితి విషమించడంతో గురువారం మృతి చెందింది. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు.

దారిదోపిడీ కేసులో రిమాండ్

ప్రజాశక్తి - సీతానగరం

ఆగస్టు 12న రామచంద్రపురం ఎటుగట్టుపై జరిగిన దారిదోపిడీ కేసులో ఇద్దరు నిందితులకు న్యాయమూర్తి రిమాండ్ విధించారని ఎస్ఐ రామ్‌కుమార్ తెలిపారు. ఆగస్టు 12న రామచంద్రపురం గ్రామానికి చెందిన చెవల సుబ్బారావు తన రెండో కుమార్తె వివాహం నిమిత్తం సీతానగరం వెళ్తున్నాడు. గుర్తు తెలియని ఇద్దరు దుండగులు సీనీఫక్కీలో బండి నుంచి కింద పడిపోతున్నట్లు నటించారు. సుబ్బారావు పడిపోతున్న వాహనాన్ని పైకి లేవదీస్తుండగా దుండగులు సుబ్బారావు చొక్కా జేబులో రూ.20వేలను అపరహరించారు. దీనిపై బాధితుడు పోలీసులకు పిర్యాదు చేశాడు. విచారణలో గోకవరం గ్రామానికి చెందిన మేకల రాము, నరుకుర్తి రాజులను అరెస్టు చేసి వారి నుంచి రూ.15,600 రికవరీ చేశారు. శుక్రవారం నిందితులను కోర్టులో హాజరు పరచగా ఒక్కొక్కరికి పద్నాలుగు రోజులు రిమాండ్ విధించినట్లు సీతానగరం ఎస్ఐ రామ్ కుమార్ తెలిపారు.

అట్రాసిటీ కేసు కొట్టివేత

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని గుమ్మిలేరులో జరిగిన ఘటనలో నమోదైన ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసులో 32 మందిపై పెట్టిన అభియోగం రుజువు కాకపోవడంతో శుక్రవారం కేసును కొట్టివేస్తూ రాజమహేంద్రవరం ఎస్‌సి, ఎస్‌టి కోర్టు న్యాయమూర్తి తీర్పును వెల్లడించారు. వివరాల్లోకి వెళ్తే 2017 అక్టోబర్ నెలలో ఆలమూరు మండలం గుమ్మిలేరులో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు విషయంలో రెండు గ్రూపులు మధ్య వివాదం ఏర్పడింది. దీంతో వారు ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకున్నారు. ఈ నేపథ్యంలో అప్పటి ఎస్ఐ ఎం.శేఖర్ బాబు విచారణ చేసి రెండు వర్గాలపై కేసు నమోదు చేశారు. ఈ కేసుల్లో ఆరు నెలల క్రితమే ఒక గ్రూపునకు చెందిన కేసును కొట్టి వేశారు. మరో కేసులో గుమ్మిలేరుకు చెందిన 38 మందిపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేశారు. దీనిలో ఆరుగురు అనివార్య కారణాలతో మృతి చెందడంతో ఈ కేసులో 32 మంది మిగిలారు. గత ఎనిమిది సంవత్సరాలుగా వాయిదాలు జరుగుతూ ఉండగా శుక్రవారం పూర్తి విచారణ అనంతరం 32మందిపై పెట్టిన అభియోగం రుజువు కాకపోవడంతో కేసును కొట్టివేస్తూ రాజమహేంద్రవరం ఎస్‌సి, ఎస్‌టి కోర్టు న్యాయమూర్తి సాయి సునంద తీర్పు వెల్లడించినట్లు ఈ కేసులో న్యాయవాదులుగా ఉన్న ఎస్ఎస్.ప్రకాష్ రావు, నామన సీతారాంలు విలేకరులకు తెలిపారు.

యువకుని మృతి కేసులో ఇద్దరికి రిమాండ్

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలోని మునికూడలికి చెందిన మురాల అనిల్‌దేవ ఆత్మహత్య కేసులో ఇద్దరికి రిమాండ్ విధించారని సీతానగరం ఎస్ఐ రామ్‌కుమార్ తెలిపారు. మునికూడలికి చెందిన మురాల అనిల్ దేవ ఉరి వేసుకొని చనిపోయాడు. దీనిపై దేవ అమ్మమ్మ సుభద్రమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు గత నెల 29న కేసు నమోదు చేశారు. ఈ నెల 3న కుటుంబ సభ్యుల సమక్షంలో శవ పరీక్ష నిర్వహించారు. యువకుని మృతిలో నిందితులు బొబ్బిలిలంకకు చెందిన కప్పల సతీష్, రాజమండ్రికి చెందిన కాలుకురాస వరుణ్ అలియాస్ చిన్నగా గుర్తించి అరెస్టు చేశారు. వారిని కోర్టులో హాజరు పర్చగా 14 రోజులు రిమాండ్ విధించిందని ఎస్ఐ తెలిపారు.

గంజాయి తరలిస్తున్న ముగ్గురు అరెస్ట్

ప్రజాశక్తి- గోకవరం

స్కూటీపై గంజాయిని తరలిస్తున్న ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. సిఐ సత్యకిశోర్ తెలిపిన వివరాల మేరకు రాజమహేంద్రవరానికి చెందిన చింతల మురారీ, సూరి హేమంత్, దూలపల్లి నాని ఏజెన్సీ ప్రాంతం నుంచి స్కూటీపై గోకవరం మీదుగా రాజమహేంద్రవరంకు గంజాయిని తరలిస్తున్నారు. గోకవరం ఠాణా సెంటర్ వద్ద పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. స్కూటీపై వెళుతున్న వీరిని ఆపి తనికీలు నిర్వహించగా 11 కేజీల గంజాయిని గుర్తించారు. గంజాయితీ పాటూ రెండు సెల్ ఫోన్లు, ఒక స్కూటీని స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేశారు. మత్తుపదార్థాల రవాణా, విక్రయం, వాడకం వంటి చర్యలకు పాల్పడితే కఠినంగా శిక్షిస్తామన్నారు. ఈ తనిఖీల్లో గోకవరం ఎస్ఐ పవన్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం

ప్రజాశక్తి - రావులపాలెం

ప్రజా సమస్యల పరిష్కారమే తొలి ప్రాధాన్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎంఎల్ఎ బండారు సత్యానందరావు తెలిపారు. శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎంఎల్ఎ బండారు పాల్గొని ప్రజల నుంచి వచ్చిన మొత్తం 52 ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

మూడో దశ భూముల రీ సర్వే పూర్తి చేయాలి

జెసి టి.నిషాంతి

ప్రజాశక్తి - అమలాపురం

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మూడో దశ భూముల రీసర్వే ప్రక్రియను నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి చేయాలని జెసి టి.నిషాంతి రెవెన్యూ, సర్వే సిబ్బందిని ఆదేశించారు. శుక్రవా రం స్థానిక కలెక్టరేట్ నందు కొత్తపేట, రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ల పరిధిలోని తహశీల్దార్లు మండల సర్వేయర్లతో సమావేశం నిర్వహించి రీ సర్వే ప్రక్రియ జాయింట్ ఎల్పిఎంల పరిష్కార పురోగతులపై సమీ క్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడో దశ రీ సర్వే ను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మూడో దశ రీసర్వే కార్యకలాపాలు ఈనెల 3న ప్రారంభమయ్యాయని, రైతులు సద్వినియోగం చేసుకొని భావితరాలకు వివాద రహిత భూములను అందించాలని సూచించారు. రైతులు షెడ్యూల్ ప్రకారం రీ సర్వేకు హాజరై తమ సొంత పొలం హద్దులు చూపి సర్వే చేయించుకొనేలా ప్రోత్సహించాలన్నారు. జిల్లాలో అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో రీ సర్వే ప్రక్రియను దశల వారీగా ప్రభుత్వ మార్గదర్శ కాల ప్రకారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూ పరిపాలన ప్రక్రియలో సంబంధిత భూములు సంయుక్త ఉన్న సందర్భంలో వాటిని సబ్ డివిజన్ లేదా వ్యక్తిగత హక్కుల ప్రక్రియ భూ యజమానుల దరఖాస్తు అభీష్టానికి అనుగు ణంగా ప్రకారం విభజించి పెండింగ్ కు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కుటుంబం లేదా భూమిపట్ల హక్కులు కలిగి ఉన్న పలువురు భూమి యజమానులు లేదా వారసుల స్థలాన్ని విభజిస్తూ వ్యక్తిగత హక్కులు సంక్రమింప చేయాలన్నారు. దీని ద్వారా ప్రతి యజమాని తనకి సంబంధించిన భాగం పత్రాలతో పాటుగా స్పష్టంగా తెలిసే అవకాశం ఏర్పడుతుం దన్నారు ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒలు దేవరకొండ అఖిల, పి.శ్రీకర్, తహశీల్దార్లు, మండల సర్వేయర్లు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న జెసి టి.నిషాంతి



ముమ్మిడివరంలో తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న న్యాయవాదులు

సిజెఐపై దాడికి నిరసన

ప్రజాశక్తి - ముమ్మిడివరం

సిజెఐ జస్టిస్ బిఆర్.గవాయ్‌పై దాడి రాజ్యాంగం, న్యాయవ్యవస్థ పై జరిగినదాడిగా ముమ్మిడివరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వడ్డీ నాగేశ్వర రావు పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక కోర్టు ప్రాంగణంలో సిజెఐపై దాడిని నిరసిస్తూ చేపట్టిన రిలే నిరసన దీక్షలు నాలుగో రోజైన శుక్రవారం శిబిరం నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్ళి నిరసన ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ మళ్ళీ ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా దోషులకు కఠిన శిక్ష విధించాలని తహశీల్దార్ సుభాష్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ నిరసనలో తటవర్తి నాగరాజారావు, మట్టపర్తి వెంకటేశ్వరరావు, మూడే వెంకట్రావు, జి వెంకటేశ్వరరావు, దోనిపాటి ఆంజనేయులు, పివి.చక్రవర్తి, కాశి సింహాద్రి వర్మ, ఎం టి వి ప్రసాద్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.పట్టిన నిరాహార దీక్షలు కొనసాగాయి. **అమలాపురం:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్.గవాయ్‌పై జరిగిన దాడి ప్రయత్నాన్ని బాబూ జగ్జీవన్ రామ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేసన్ అధ్యక్షుడు మడికి శ్రీరాములు శుక్రవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. సాక్షాత్తూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పైనే దాడికి యత్నిస్తే సామాన్య పౌరునికి రక్షణ ఎక్కడ ఉంటుందని ఆయన అన్నారు. ఈ సంఘటనను ప్రతి భారత పౌరుడు కచ్చితంగా ఖండించాలని అన్నారు. దాడికి యత్నించిన న్యాయవాది రాకేష్ కిషోర్ పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సిజెఐపై దాడి హేయమైన చర్య

మామిడికుదురు: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డి.ఆర్.గవాయ్ పై జరిగిన దాడి హేయమయిందని ఎపి షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం మామిడికుదురు మండల శాఖ కార్యవర్గ సమావేశం ఖండించింది. మామిడికుదురు ఎస్‌సి కమ్యూనిటీ హాల్ నందు శుక్రవారం అధ్యక్షుడు కారుపల్లి కళ్యాణ బాబు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత అత్యున్నత న్యాయస్థానంలో ఉండే ప్రధాన న్యాయమూర్తి పైనే దాడి జరిగితే సాధారణ ప్రజలకు ఏమి రక్షణ ఉంటుందని, ఈ దాడితో యావత్తు భారతం ఆందోళనకు గురైందన్నారు. ఇది భారత రాజ్యాంగంపై దాడిగా అభివర్ణించారు. ఇటువంటి చర్యలు జరగకుండా చూసుకోవాలని దాడికి పాల్పడిన వ్యక్తి పైన చర్యలు తీసుకోవాలని సమావేశం డిమాండ్ చేశారు. సమావేశంలో సాధనాల సత్య నారాయణ, గడ్డం భాస్కర్, భత్తుల రమేష్ బాబు, పెయ్యల వీరభద్రరావు, భయ్యా మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మానసిక ఆరోగ్య దినోత్సవం

ప్రజాశక్తి - రామచంద్రపురం

పట్టణంలోని బేతస్థ న్యూ లైఫ్ హాస్టల్లో శుక్రవారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. న్యాయమూర్తి సీనియర్ సివిల్ జడ్జి కె.వెంకటేశ్వరరావు, ఛైర్మన్ మండల లీగల్ సర్వీస్ అథారిటీ వారి ఆదేశాలతో జరిగిన ఈ కార్యక్రమంలో న్యాయ అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. 1992లో 150 దేశాలు ఏకమై ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం స్వచ్ఛంద సంస్థల ద్వారా మానసిక ఆరోగ్యంపై అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నారని అన్నారు. అక్టోబర్ 10న ప్రపంచ వ్యాప్తంగా ఈ సదస్సులు నిర్వహిస్తున్నారని అన్నారు. పలు న్యాయపరమైన విషయాలను తెలిపారు. బెతస్ట న్యూ లైఫ్ సెంటర్ హాస్టల్ నందు బార్‌అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కె.ప్యానల్ అడ్వకేట్ దోమలపాటి. సత్యనారాయణ మాట్లాడారు. న్యూలైఫ్ సెంటర్ ఛైర్మన్ అలగ్జాండర్, సతీమణి ఫ్లెక్సీయా పాల్గొన్నారు . మానసిక వికలాంగులకు, పిల్లలకు బిస్కెట్స్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. **రాజోలు:** పపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకుని రాజోలు వివేకానంద మనోవికాస కేంద్రంలో శుక్రవారం రాజోలు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మానసిక ఆరోగ్య ప్రాముఖ్యత న్యాయ అవగాహనా సదస్సు నిర్వహించారు. పానల్ లాయర్ జెహెచ్.సాగర్ ముఖ్య అతిథిగా పాల్గొని మానసిక ఆరోగ్యం ప్రాముఖ్యత, అవి ప్రజల జీవితాలపై చూపించే ప్రభా వాలు, మానసిక రోగుల పరిరక్షణ చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మనో వికాస కేంద్రం నిర్వాహకురాలు మటపర్తి లక్ష్మీ, పారాలీగల్ వాలంటీర్లు ఎస్.మహాలక్ష్మి, కె.సురేంద్ర కుమార్, హైమావతి, కోర్టు సిబ్బంది మూర్తి తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం:** ప్రతీ ఒక్కరూ మానసిక ఒత్తిడి లేని జీవన విధానం అలవర్చుకోవాలని మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్ మరియు జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ రహంతుల్లా పేర్కొన్నారు. స్థానిక కమ్యూనిటీ ఆసుపత్రిలో శుక్రవారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆసుపత్రి ఆవరణలో ఇన్‌ఛార్జ్ సూపరిండెంట్ కౌశిక్ అధ్యక్షతన న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. సదస్సులో బార్ ప్రెసిడెంట్ వడ్డీ నాగేశ్వర రావు, అడ్వకేట్స్ పివి.చక్రవర్తి, ప్యానల్ లాయర్స్ ఎండి ఆలీ హాసన్, ఆసుపత్రి సిబ్బంది రోగులు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన

ప్రజాశక్తి - ఆత్రేయపురం

గ్రామీణ ప్రాంతాలలో రోజురోజుకీ పెరుగుతున్న సైబర్ నేరాలు తిరుగుతున్న దృష్ట్యా వాటిపై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు మాదకద్రవ్యాల నిరోధం, మహిళల పట్ల గౌరవంగా నడుచు కోవడం మరియు కొన్ని అంశాల గురించి జన జాగతి రథం ద్వారా పోలీసులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. జన జాగతి రథం మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు ఈ నేపథ్యంలో శుక్రవారం జన జాగృతి రథం మండల కేంద్రం ఆత్రేయపురం వచ్చింది. బస్టాండ్ సెంటర్లో ఎస్ఐ ఎస్.రాము స్క్రీన్‌ల ద్వారా సైబర్ నేరాలు అంశాలపై అవగాహన కల్పించారు.

సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి - రావులపాలెం

ప్రజా సంక్షేమం, విద్యాభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎంఎల్ఎ బండారు సత్యానం దరావు అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ బాలికల పాఠశాలను ఆయన సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో నందం వీరవెంకట సత్యనారాయణ, కొప్పిశెట్టి ప్రసాద్, జక్కంపూడి బాలాజీ, కోట సోమేశ్, ఎంఇఒ బి.శ్రీనివాసరాజు పసుపులేటి రాధాకష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నిర్మూలన అందరి బాధ్యత

ప్రజాశక్తి - కొత్తపేట

ఎయిడ్స్ నిర్మూలన అందరి బాధ్యతని పలువురు అన్నారు. విశ్వకవి వేమన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కెపి.రాజు అధ్యక్షతన రెడ్ రిబ్బన్ క్లబ్ మరియు జువాలజీ ఆధ్వర్యంలో శుక్రవారం అమలాపురానికిచెందిన జనకల్యాణ్ వెల్ఫేర్ సొసైటీ హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన కార్యక మాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జి.శ్రీనివాసులు ప్రాజెక్ట్ మేనేజర్ విచ్చేసి విద్యా ర్థులకు ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎయిడ్స్ ను దేశవ్యాప్తంగా 2030 నాటికి నిర్మూలించాలని తెలియజేశారు. కార్యక్రమంలో కె.సూర్యనారాయణ, సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపల్ టి. రమాదేవి, అధ్యాపకులు డాక్టర్ జి.శ్రీనివాసులు, బి.విజయ్‌కుమార్, పి.సాయికష్ణ తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణా టీకాలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని హసన్‌బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్‌రావు ఆధ్వర్యంలో రామచంద్రపురం పశుసంవర్థక ఎడి డాక్టర్ ఒ.రామకృష్ణ పర్యవేక్షణలో గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు పశువుల్లో సోకే వ్యాధులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు రైతులకు వివరించారు. గ్రామంలో ఉన్న 70 పశువులకు టీకాలు వేసినట్లు పశు సంవర్ధక సహాయకురాలు నాగ మల్లీశ్వరి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సబ్బెల్ల ప్రసాద్ రెడ్డి, పరిసర ప్రాంతాలు రైతులు పాల్గొన్నారు.

వక్ఫ్ భూముల సమస్యలపై పరిశీలన

ప్రజాశక్తి - ఆలమూరు

ఈ ఏడాది ఫిబ్రవరి 11న మడికి శివారు చిలకలపాడు, పెదపల్లలకు చెందిన గ్రామ కంఠం, వక్ఫ్ భూముల సమస్యలు పరిష్కరించాలని పలువురు గ్రామస్తులు రాజ మహేంద్రవరం తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వక్ఫ్ బోర్డ్ ఆడిటర్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ షఫీవుల్లా, వక్ఫ్ బోర్డ్ మరో అధికారి షేక్ రసూల్ జానీలకు వినతిపత్రం అందజేసిన విషయం విధితమే. దీనిపై స్పందించిన వక్ఫ్ బోర్డు ఆదేశాల మేరకు శుక్రవారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వక్ఫ్ బోర్డ్ ఆడిటర్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ షఫీవుల్లా, వక్ఫ్ బోర్డ్ మరో అధికారి షేక్ రసూల్ జానీలు విచ్చేసి భూ స్వభావాన్ని స్థానిక రెవెన్యూ, సర్వే అధికారులతో కలసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వారు మాట్లాడు తూ సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని, రెవెన్యూ, సర్వే, వక్ఫ్ బోర్డ్ అధికారులు తెలి పారు. త్వరగా సమస్య పరిష్కరించి రిజిస్ట్రేషన్ల లావాదేవీల ప్రక్రియకు సుగమన మార్గాన్ని మాకు కల్పించాలని గ్రామస్తులు అధికారులను కోరారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు దొండపాటి సుబ్బరాజు, పాలూరి సత్తిబాబు, కొత్తపల్లి బుజ్జి, చెక్కపల్లి చిట్టిబాబు, గంగిశెట్టి దొరబాబు, కొత్తపల్లి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



చిలకలపాడులో వక్ఫ్ భూమిని పరిశీలిస్తున్న అధికారులు

'వైసిపి కోటి సంతకాల' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - అమలాపురం

వైసిపి అధినేత, మాజీ సిఎం వైయస్.జగన్ ఆదేశాల మేరకు, మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణను నిరసిస్తూ ఈ నెల 14 నుంచి ప్రారంభమయ్యే కోటి సంతకాల ప్రజా ఉద్యమం యొక్క పోస్టర్ ఆవిష్కరణ శుక్రవారం మాజీమంత్రి పినిపే విశ్వరూప్ నివాసంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి, ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్, ఎంఎల్‌సి కుడుపూడి సూర్యనారాయణరావు, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు, మాజీ ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్, అమలాపురం కోఆర్డినేటర్ పినిపే శ్రీకాంత్, పి.గన్నవరం కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు, రామచంద్రపురం కోఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాస్ తదితరులు ఉన్నారు.

రామారావును సత్కరించిన నాయకులు

ప్రజాశక్తి - అయినవిల్లి

వైసిపి రాష్ట్ర బూత్ కమిటీ వింగ్ సెక్రటరీ గా నియమితులైన చెట్ల రామారావు శుక్రవారం అమలాపురం నియోజకవర్గం కో ఆర్డినేటర్ పినిపే శ్రీకాంత్‌ని, రామచంద్రపురం నియోజకవర్గం కో ఆర్డినేటర్ పిల్లి సూర్య ప్రకాష్‌ని మర్యాదపూర్వకంగా కలిసి కతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు రామారావును సత్కరించారు. కార్యక్రమంలో పి.గన్నవరం మండల విద్యార్థి కమిటీ అధ్యక్షుడు కొండేటి సురేష్‌బాబు, సోషల్ మీడియా అధ్యక్షుడు ఆకుమర్తి రమేష్, మానేపల్లి వైస్ ప్రెసిడెంట్ ఉండ్రాజవరపు దుర్గారావు, కె.జగన్నాథపురం వైస్ ప్రెసిడెంట్ అకుమర్తి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలతో అభివృద్ధి పనులు

ప్రజాశక్తి - మండపేట

పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి పనులు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మండపేట ఆలమూరు రోడ్డులో మున్సిపల్ నిధులతో చేపట్టిన పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో పురపాలక సంఘం కమిషనర్ టివి.రంగారావు, అర్అండ్‌బి ఎస్ఇ, ఇఇ డిఇ, మునిసిపల్ ఎఇ దాసరి పవన్ తదితరులు పాల్గొన్నారు

అవినీతి రహిత వికసిత్ భారత్ లక్ష్యంగా పని చేయాలి

ప్రజాశక్తి - ఆలమూరు

అవినీతిరహిత వికసిత్ భారత్ లక్ష్యంగా అందరూ పనిచేయాలని ఎపి గ్రామీణ బ్యాంకు విజిలెన్స్ అధికారి ఈదర రాంబాబు కోరారు. గ్రామీణ బ్యాంకు చొప్పెల్ల శాఖ ఆధ్వర్యంలో విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలపై ఆయనశుక్రవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఒడి ఎం.లక్ష్మీ చైతన్య, మేనేజర్ కె.ఉదయ్‌కుమార్ దొర, ఆఫీసర్స్ ఎం.సాగర్, ఆర్.సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చిత్రకళా పోటీల్లో పాలగుమ్మి విద్యార్థులకు అవార్డులు

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

క్రియేటివ్ హార్ట్స్ అకాడమీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ సంస్థ 10వ వార్షికోత్సవం సందర్భంగా అంజి ఆకొండి ఆధ్వర్యంలో నిర్వహించిన చిత్రకళా పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు అవార్డులు సాధించి నట్లు పాలగుమ్మి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం గుంట్రు వెంకటేశ్వరరావు శుక్రవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిత్రకళా పోటీలలో పాల్గొనేలా ప్రోత్సహించినందుకు పాలగుమ్మి ఉన్నత పాఠశాల పార్ట్ టైం ఇనస్ట్రక్టర్ ఆర్ట్ ఎడ్యుకేషన్‌గా పనిచేస్తున్న పోలిశెట్టి నరసింహ చంద్రకుమార్‌కు గ్రేట్ క్రియేటివ్ టీచర్ అవార్డ్ లభించింది. అవార్డులు సాధించిన విద్యార్థులను, పోలిశెట్టి నరసింహ చంద్రకుమారేను ఉపాధ్యాయులు అభినందిం చారు.

జిఎస్‌టి 2.0పై అవగాహన

ప్రజాశక్తి - కొత్తపేట

ఎంఎల్ఎ సత్యానందరావు పిలుపు మేరకు కొత్తపేట గ్రామం మెయిన్ రోడ్డులో సూపర్ జిఎస్‌టి సేవింగ్స్‌లో భాగంగా వ్యాపారులను కలిసి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కొత్తపేట గ్రామ పంచాయతీ సర్పంచ్ బూసి జయలక్ష్మి భాస్కర్‌రావు, టిడిపి సీనియర్ నాయకులు కంఠంశెట్టి శ్రీని వాసరావు, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ వాసంశెట్టి సత్యనారాయణ, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎలిశెట్టి ప్రభాకర్ యల్లమెల్లి జగన్మోహన్, మిద్దె ఆదినారాయణ దేవపాటి వెంకటేశ్వరరావు, తమ్మన సాయి ప్రసాద్, ముద్రగడ ఫణి, తదితరులు పాల్గొన్నారు..

బాణసంచా తయారీ కేంద్రాల పరిశీలన



లైసెన్స్‌లను తనిఖీచేస్తున్న రామచంద్రపురం ఆర్‌డిఒ డి. అఖిల

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలాలో ఉన్న బాణసంచా తయారీ కేంద్రాలను రామచంద్రపురం ఆర్‌డిఒ డి.అఖిల , జిల్లా ఫైర్ ఆఫీసర్, జిల్లా లేబర్ ఆఫీసర్, సబ్- డివిజనల్ పోలీసు అధికారి, రెవెన్యూ సిబ్బంది తో కలసి శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. రామచంద్రపురం డివిజనల్ లోని మొత్తం మందుగుండు సామాగ్రి తయారీ కేంద్రాల లైసెన్స్ లు అనుమతులు కలిగి 7 యూనిట్లు ఉన్నయి, అమ్మకం లైసెన్స్ 5 యూనిట్లు అనుమతులు కలిగి ఉన్నాయని అధికారులు గుర్తించారు. కార్యక్రమంలో డిఎస్‌పి రఘువీర్ ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.
లైసెన్సులను పరిశీలిస్తున్న ఆర్డీవో అఖిల

వాడ్రేవుపల్లి, చాకలిపాలెం తదితర ప్రాంతాల్లో

పి.గన్నవరం: కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం వాడ్రేవుపల్లి, చాకలిపాలెం పలు ప్రాంతాలలో బాణసంచా మాల్ సేల్ దుకాణాలు, తయారీ యూనిట్లు నిల్వ కేంద్రాలపై తహశీల్దార్ పి.శ్రీపల్లవి, ఎస్ఐ బి.శివకృష్ణ, ఎస్‌హెచ్‌ఒ మరియు అగ్నిమాపక అధికారులు సంయుక్తంగా తనిఖీలు ప్రారంభించారు. లైసెన్సులు, భద్రత ప్రమాణాలు, ముడిసరుకు నిల్వలు తదితర అంశాలను పరిశీలించి నిర్దేశిత నిబంధనలు పాటించాలని యూనిట్ యజమానులకు వివరించారు. ప్రాణ, ఆస్తి భద్రతకు విఘాతం కలిగించే లోపాలు ఉంటే సరిదిద్దాలని హెచ్చరించారు.వారి వెంట ఆర్ఐ డాంగే, విఆర్ఓ లు, అగ్నిమాపక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



వాడ్రేవుపల్లిలో బాణసంచా నిల్వ లు తనిఖీ నిర్వహిస్తున్న తహశీల్దార్, ఎస్ఐ తదితరులు

ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీ

ప్రజాశక్తి - పి.గన్నవరం

ఉపాధి హామీ చట్టం కింది సంవత్సరంలో రూ.11,90,03,334 వ్యయంతో పనులు చేపట్టారని జిల్లా పీడీ ఎం.మధుసూదన్ పేర్కొన్నారు పి.గన్నవరం మండలం పరిషత్ కార్యాలయంలో ఎంపిపి గనిశెట్టి నాగలక్ష్మి అధ్యక్షతన శుక్రవారం మండల సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. రూ.8,53,03,230 ఉపాధి వేతనాలు కాగా రూ.3,37,00,104 మెటీరియల్ రూపంలో ఖర్చు చేశారన్నారు. ఉపాధి హామీ పనుల నుంచి రూ.10,700, పంచాయతీరాజ్ పనుల నుంచి రూ.12,700 రికవరీ చేశామన్నారు. సమావేశంలో అంబుడ్స్‌మెన్ ఎవి.శ్రీనివాస్, సోషల్ ఆడిటర్ ఎమ్.సునిల్, ఎపిడి మహేష్‌కుమార్, అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి సత్యనారాయణ, ఎస్ఆర్ డి.సింహాద్రి, ఎపిఒ సిహెచ్.లక్ష్మీ నారాయణ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.